





అంగరంగ వైభవంగా రెండోరోజు బ్రహ్మోత్సవాలు



స్నపన తిరుమంజనం



వేణుమాధవా.. ఆపద్బాంధవా



తిరుమల, న్యూస్‌టుడే: గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులతో తిరుమల కిటకిటలాడుతోంది. శ్రీవేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం చిన్నశేష వాహన సేవ జరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడుగంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు శ్రీమలయప్ప స్వామివారు సరస్వతీదేవి అలంకారంలో హంస వాహనాన్ని అధిరోహించారు. గ్యాలరీల్లో భక్తులు స్వామివారి వైభోగాన్ని కనులారా వీక్షించి పునీతులయ్యారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్‌లో శిలాతోరణం వరకు వేచిఉన్నారు. వాహనసేవల్లో పెద్దజీయర్, చిన్నజీయర్, తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్‌వో శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

- బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవేంకటేశ్వర నృత్య కళాశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బృందాల ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.





నేటి వాహన సేవలు

మూడో రోజు ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సింహ వాహన సేవ, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ముత్యపు వాహనసేవ జరగనుంది.

కోదండరాముడిగా అలరించిన కళాకారుడు



ఆకట్టుకున్న యువతుల నృత్యరూపకం



తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. తమిళుల పవిత్రమాసం పెరటాసి, శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సర్వదర్శనానికి ఎస్ఎస్‌డీ టోకెన్లు లేకుండా వచ్చిన భక్తుల రద్దీ శనివారం ఆకస్మికంగా పెరిగింది. ఉచిత సర్వదర్శనానికి వచ్చిన భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగ్‌రోడ్డులోని అక్టోపస్ భవనం వరకు మూడు కిలోమీటర్లు క్యూలైన్‌లో వేచిఉన్నారు. సర్వదర్శనానికి దాదాపు 24 గంటలకుపైగా పడుతోందని తితిదే ప్రకటించింది. రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు పొందిన భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లోని పది కంపార్ట్‌మెంట్లలో వేచిఉన్నారు. వీరికి మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 54,866 మంది దర్శించుకున్నారు. రూ.2.60 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

నేడు మంత్రుల రాక

పుంగనూరు: హోం మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ ఆదివారం పుంగనూరు వస్తున్నట్లు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి శనివారం తెలిపారు. అపహరణకు గురై మృతి చెందిన బాలిక అస్ఫియా అంజుమ్ తల్లిదండ్రులను వారు పరామర్శిస్తారన్నారు.





వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, చిత్రంలో మంత్రి ఆనం, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

INNOVATIVE TECHNOLOGY:- Wanted APP Developers and Web Designer, Send your resume with details & Experience, Innovative Business Ideas and Business Plans are Invited Best Ideas will be Rewarded with Cash Prize and Selected Projects will be Funded, No Need of any Paments and any Conditions. Good and Selected Projects will be Financed with Terms and Conditions. Contact Number:- 74160 22293, 97040 28633. Mail Id: pralayalayakaverirekha8@gmail.com, vinnuvinnu34358@gmail.com.

Bell Fresh Foods Parota, Chapathi, Poori Distributors కావలెను. Ct.: 9032356717.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

తిరుపతి నగరంలో రామకృష్ణ థియేటర్ సర్కిల్ వద్ద రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్ పూర్తి సామానులు, ఫర్నిచర్‌తో అమ్మబడును. Cont: 86868 62871.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

WATER PROOFING

Hi-Tech Water Proofing, All Leakage Works, Tanks, Bathrooms, Slabs, Side Walls, Crock Filling, Pressure Grt. 10Y Gty. ✆ 7095112131.

EDUCATION

WANTED: B.Sc., (N), M.Sc., (N) & MPT Faculty Few Management Seats are Available for BPT & B.Sc., (N). Contact No: ✆ 95156 56253/ 92478 93939.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్సులు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PROFESSIONAL SERVICES

VAASTU

పరిశోధన అనుభవము గల వాస్తుశాస్త్ర నిపుణులు గౌరు వాస్తు మునియ్య. పాత ఇల్లు వాస్తు మార్పులు చెప్పబడును. క్రొత్త ఇంటి ప్లానులు ఇవ్వబడును. 100% మీ ఇంటి నిర్మాణం అయ్యేంత వరకు అందుబాటులో ఉండగలను. 96409 64570.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

BAIRAGIPATTEDA

TUDA Approved, 1st Floor Wood Work POP Ceiling Ready to move Fresh 3 BHK Flat for Sale. East/ North Corner Flat at 1st Floor @ kesavayanagunta 1562 sqft for my own Flat. 72 LAKHS. Call: 63016 63544, 86862 67772.

KORLAGUNTA

ఉపాధ్యాయ నగర్, 3వ అంతస్తు, తూర్పు ముఖం 2BHK, 12 సంవత్సరాల ప్లాట్, 1067 sft (12.5 అంక ల్యాండ్ షేర్), కబోర్డ్స్, కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యాలతో Rs.37 లక్షలు. Ph: 9849263261

GENERAL

కొర్లగుంట మారుతినగర్, తిరుపతి Opp: DBR హస్పటల్, JKS అపార్ట్‌మెంట్ 2 BHK 1134 Sft ఫ్లాట్స్ అమ్మబడును. శ్రీనివాసం వెనుక. ✆ 9490271391, 8142959396.

Ready to Occupy: తిరుపతి, గొల్లవానిగుంట 150 అ॥ రోడ్‌లో & చెన్నై - బెంగళూరు NH6 దగ్గర, మల్లంగుంటలో 2 BHK, 3 BHK Flats అమ్మబడును. Free car facility to visit. ✆ 72880 55456, 63023 03567.

తిరుపతి, కపిలతీర్థం దగ్గర 1 BHK, తూర్పు ముఖం Pent హౌస్, ఉపాధ్యాయ నగర్‌లో 3 BHK ఉత్తర ముఖం మరియు తిరుచానూరు, మాయబజార్ నందు 5th ఫ్లోర్‌లో 2 BHK పడమర ముఖం ఫ్లాట్లు అమ్మబడును. ✆ 95028 53449.

Apartments with 15 units 2 BHK flats with total builtup area of 15700 Sq.Ft Sale near taj hotel in Tirupati. Useful for home stay Accommodations for Immediate possession. Interested buyers pls cont: 93921 74441, 81790 70775.

HOUSE FOR SALE

GENERAL

COMMERCIAL Cum Residential Building 3600 sqft (36 sqft width and 100 sqft Length) Two Floors for Sale. at G.S. Mada Street, Tirupati. ✆ 97045 87840.

రేణిగుంట KLM హస్పిటల్ దగ్గరలో 108 అంకణాలలో కట్టిన 2 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. (3 BHK ఇంటితోపాటు) స్కూల్స్, హాస్పిటల్స్, కాలేజీలు, హోమ్‌స్టే, ఆఫీసులకు అనువైనది. ✆ 90101 41122.

తిరుపతి నడిబొడ్డున పూలవీధిలో 3 పోర్షన్స్ కొత్తగా కట్టిన ఇల్లు అమ్మబడును. సింగిల్ బెడ్‌రూమ్స్ -(2), డబుల్ బెడ్‌రూం -(1). 350 అం॥ బోర్‌వెల్ కలదు. Cont: ✆ 94402 47107.

LAND FOR SALE

GENERAL

చెన్నై- బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ హైవేకి 1 కి.మీ దూరంలో పలమనేరు ప్రక్కన గడ్డూరు దగ్గర 5 ఎకరాల భూమి అమ్మబడును. బ్రోకర్లు లేరు. నేరుగా సంప్ర: ✆ 92431 14117.

PLOT FOR SALE

THANAPALLI CIRCLE

తనపల్లి రోడ్డులో TUDA అనుమతి పొందిన శ్రీవారి టెంపుల్ బెల్స్ లేఔట్ నందు 'తూర్పు ముఖం' 40 అడుగుల రోడ్డు, 33x60 = 55 Ank జాగ @ Rs.1,37,000 ఒక అంక, తాజ్ హోటల్ నుండి 1.5 Km దగ్గర్లో, సకల సౌకర్యాలతో ఇండ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువుగా Ph: 9849263261.

GENERAL

Tuda Approved Plots, Near Taduku, Puttur, 30 x 40, 5 Lakhs Only. Contact: 98492 84874.

దసరా ఆఫర్; నెల్లూరు సిటీ, గూడూరులో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు Ready గా ఉన్న మా లేఅవుట్‌లో లోను వసతి మరియు ఫ్రీ రిజిస్ట్రేషన్ ఆఫర్‌తో ప్లాట్లు అమ్మబడును. ✆ 79954 34866

Brundavanam 80 feet - 24 Ankanams Hero 60 feet 3rd bit - 45 Ankanams postal colony - 50 Ankanams. Tirupati. Contact: 81431 11079.

165 ankanams plot for sale near Air Bypass Road. 5.5 lakhs per ankanam. Ph: 8073415714

తిరుపతి - రేణిగుంట Whitefield Venture తుడ అప్రూవల్ లేఔట్ నందు తూర్పుముఖం 1917 Sq.ft కొలత గల Plot అమ్మబడును. Ph.No: ✆ 73374 16523.

తిరుపతి గోవిందరాజస్వామి గుడి దక్షిణ మాడ వీధిలో 20 అడుగులు వెడల్పు, 125 అడుగులు పొడవు 75 అంకణములు ఖాళీ స్థలము విక్రయించబడును. ✆ 84980 78076.

తిరుపతి RTC బస్టాండ్ నుండి కేవలం 6 KM లో పలు కార్పొరేట్ అకార్డ్ - ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, శ్రీ చైతన్య - ఎమరాల్డ్ కాలేజ్, CPR - Signature విల్లాస్, ప్రముఖ VERITAS SAINIK SCHOOL దాటగానే C.రామాపురం వద్ద 150 feets రోడ్‌కు ఆనుకున్న మా Phase-1 వెనుక Phase-2 TUDA అప్రూవ్డ్ లేఔట్ నందు అభివృద్ధి చేస్తున్న శ్రీ పద్మావతి లీలా కృష్ణ గార్డెన్స్ లేఔట్ లో PLOTS అమ్మకమునకు కలవు. సంప్ర. 73861 43336.

తిరుపతి-తిరుచానూరు, MNM పెట్రోల్ బంక్ బైపాస్ రోడ్డుకు ఉత్తరంగా కొత్తపాళ్యం లేఅవుట్‌లో ప్లాట్ నెం: 162, 61 x 44 = 75 అం॥లు నార్త్ మరియు వెస్ట్ కార్నర్ తుడా అప్రూవ్డ్ కలిగిన ప్లాటు అమ్మబడును. ✆ 98495 95987.

తిరుపతి లాటిలోప్ వద్ద ఒక అం: రూ 1,99,000/- లకే, పాపానాయుడుపేట శివుని గుడి దగ్గర 20 అం. 1,80,000/- లకే, అప్పలాయగుంట శ్రీ వెంకటేశ్వర గుడి వద్ద 20 అం. 1,80,000/- లకే Cont: 83090 97277.

Urgent Sale తూర్పు వాకిలి 1419 sft (33 W X 43 L) Approved Plot 33 ft రోడ్డు, ఐఐటి దగ్గర ఏర్పేడు to వెంకటగిరి రోడ్డు పల్లంపేట వద్ద కేవలం 22L. Con: 91772 23100, 83282 10044.

తిరుపతి-తూకివాకం గ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి అనువైన 47 అంకణముల ప్లాట్ అమ్మకానికి కలదు. Con: 63051 72489, 94919 31250.

తిరుపతి- సాయి బాలాజీ నగర్, తుడా అప్రూవ్డ్ లేఔట్ 36 x 66' (66 అంకణాలు), North facing, Ready to build ప్లాట్ అమ్మకానికి కలదు. Con: Ph: 63051 72489, 94919 31250.

తిరుపతి- తిరుచానూరు హైవేకు గల Toyoto Showroom ఎదురుగా Tuda వారు అభివృద్ధి చేస్తున్న లేఔట్‌కు వెళ్లే దారిలో రోడ్డుకు ఆనుకొని నూతన వెంచర్ సూర్యప్ప కళం నందు 60 x 33 కొలతల వెస్ట్ ఫేసింగ్ గల 2 Plots మాత్రమే అమ్మబడును. సంప్ర: 90100 22254.

ఖాళీ స్థలం అమ్మబడును. తిరుపతి, ప్రశాంతినగర్‌లో ఉత్తర-దక్షిణం 33, పడమర, తూర్పు 75 (33x75) పడమర రోడ్డు గల స్థలం అమ్మబడును. ✆ 79897 03691.

LEASE/ RENT

GENERAL

IDEAL FOR DHABA'S Godowns etc Vacant Land 8500 S.Ft Prime Location Kothapalli, Annamaya Marg Road, Near RK Developers, Tirupati (Very Near RTC BS) 91001 83283.

చిత్తూరు, మురుకంబట్టు అపోలో యూనివర్సిటీ ముందర 2 ఎ. ల్యాండ్ చుట్టూ కాంపౌండ్ గేట్ కలిగిన 10,000 చ॥అ॥ గోడౌన్లకు వేరే వాటికి అనుకూలంగా కలదు. వివరాలకు 83176 40109, 91770 39622.

WANTED

GENERAL

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800.

CONSULTANCY

GENERAL

Stealth ఇంజినీర్స్ వారి దసరా మెగా ఆఫర్!!! కేవలం 1800/- each Sq.ft కే ఇల్లుకట్టి ఇవ్వబడును. మీకు నచ్చిన మీరు మెచ్చిన స్టీల్ మరియు సిమెంట్‌తో పక్కా అగ్రిమెంట్‌తో ఇల్లు కట్టి ఇవ్వబడును. అన్ని రకముల కమర్షియల్ కట్టడములు కేవలం 1350/ Sqft. మాత్రమే. Contact: ✆ 93936 26376, 81259 74598.

TO LET

Rs. 6500/- Pm In between Vaikuntapuram park and arch 1st floor 1 Bhk. Ph: 9704347900

2 BHK Portion with Closed Cupboards, 1st Floor, 20-1-415A8/6, Subash Nagar, 3rd Left Cross from Sri Mulasthana Yellamma Gudi, Tirupathi. ✆ 92913 33655, 92916 00612.

3 BHK 1700 SFT New Independant House Near Tiruchanuru Toyota Car Showroom. Car Parking. Contact: 83418 80862.

2 BHK Pent House at D.No.18-7-42, Prashanthi Nagar, Near Siva Sakthi Kalyanamandapam, TPT. Cont: 77804 82457.

SCIENTIFIC WARE HOUSES FCI Specification of 13500 Sq.ft each 2 Ware Houses Totalling 26,500 Sq.ft. is Readily available for Occupation for rent at Adjacent National Highway Near to the Airport PCR Ware Housing Ltd. D.No: 3-147, Guravarajupalli, Tirupati - Srikalahasti Road, Renigunta. 517520. Dist: Chittoor, Andhra Pradesh. Contact: ✆ 98490 46567, Email: pcrayulu@gmail.com, web: pcrgroup.in.

TO-LET
నెల్లూరు సిటీ నందు NH-16కు సమీపంలోని ఆటోనగర్‌లో 40 అడుగుల రోడ్డు ఫేసింగ్‌తో ఆఫీసులకు, పరిశ్రమలకు, గోడౌన్లకు పనికివచ్చు RCC బిల్డింగ్ 4500 Sq.feet (Two Floors) బాడుగకు కలదు.
వివరాలకు
77318 39773
90878 58551

TOLET
2BHK Flat with 24 hrs Water Facility in Ground Floor in Kamala Nilayam at SVP Colony, Tiruchanoor available
CONTACT
9000949468
8179063734

JOBS

తిరుపతి, దామినేడు ఫోర్డ్ కార్ షోరూమ్ ప్రక్కన పద్మావతి ప్యారడైజ్ నెల్లూరు రుచులు ఏసీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు క్యాషియర్స్, స్టీవార్డ్స్, మార్కెటింగ్ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 91770 86320.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆటోనగర్ బ్రాంచ్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన వారు మరియు ట్రాన్స్ పోర్ట్ రంగంలో అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెం. నందు సంప్రదించగలరు. Ph.No: 90745 89999.

Wanted 5Yrs Exp Manager for Car Accessories in showroom, Tirupati. send resume to: harshaaccessorieshr@gmail.com WhatsApp: 7330775454

WANTED TEACHERS: Higher Physics & Telugu. Sal: 20k to 35k. Primary all Subjects. Sal: 15k to 20k CBSE Curriculum, Mangalam, Tirupati. ✆ 94920 56843, 93923 22270.

Wanted Mother Teachers for I and II Classes with good communication skills in English Experience min 5 years BCM High School, Mangalam, TPT ✆ 96869 20968.

WANTED TEACHERS Reputed School in Renigunta seeking passionate and dedicated Teachers for Pre-Primary, Primary (all subjects) and High School (Science & Social). Contact: 76708 17007.

WANTED DCE/ B.Tech/ B.Arch candidates with AutoCAD/ pre DCR Software experience to work at S.V.Planners, Tirupati. Contact: 93 93 83 99 70.

రామకృష్ణ ఓల్డేజీహోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

తిరుపతి తిరుచానూరు రోడ్డులోని Hotel నందు పనిచేయుటకు Front Office (M/F) సెక్యూరిటీ గార్డ్స్, వంటమనిషి, హౌస్‌కీపింగ్, బెల్‌బాయ్, డ్రైవరు, వాచ్‌మెన్ కావలెను. ✆ 92478 93939.

ప్రముఖ రెడ్ శాండిల్ ఫామ్ లాండ్స్ సంస్థలో (పార్ట్/ఫుల్) మార్కెటింగ్ చేయుటకు లీడర్స్ కావలెను. రిటైర్డ్ ఉద్యోగస్తులు, గృహిణులు, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, టీచర్స్‌కు ప్రాధాన్యత. 89776 24599, 70933 28674.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం.18K . ✆ 96402 58899, 96404 68899.

కర్ణాటక కొప్పళ జిల్లాలో గల కోళ్ళ ఫారంలో పని చేయుటకు సూపర్‌వైజర్స్, అకౌంటెంట్ కావలెను. phone: 7829928044

ప్రముఖ మ్యారేజీ బ్యూరోలో పనిచేయుటకు తమిళ్ చదవటము, మాట్లాడటము వచ్చిన స్త్రీ/పు కావలెను. కంప్యూటర్స్ నాలెడ్జ్ ఉన్న వారికి ప్రాధాన్యత. S.V.మ్యారేజీ లింక్స్, TPT. ✆ 83175 09381.

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత: B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన అనుభవం కలిగి ఉండవలెను. అర్హత అనుభవాన్ని బట్టి Salary నిర్ణయించబడును మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి, అర్హత మరియు అనుభవం గలవారు ఈ క్రింది Mail Id కి Bio Data పంపగలరు. bhaskar.rao@mdlz.com

E-Kart నందు పనిచేయుటకు అర్జెంటుగా Male/ Female కావలెను. Qly: ఇంటర్, Any డిగ్రీ. Salary 14,500/- Online are Available. సెల్: 8074788223, 8555890812.

HEALTH & CARE

ఆరోగ్యమే మహాభాగ్యం

DIAGNOSTIC

CARDIOLOGY

GYNAECOLOGY

CHEST PHYSICIAN

NEURO

PSYCHIATRIST

SKIN

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ నడుము, ...

JOBS

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

నైల్ లిమిటెడ్, లెడ్ రీసైక్లింగ్ ప్లాంట్ గాజులమండ్యం నందు Lab Assistant కొరకు B.Sc (Chemistry) సబ్జెక్టు గల అభ్యర్థులు కావలెను. ✆ 91776 89818, karthik@nilelimited.com

ప్రముఖ ఫొటో స్టూడియో నందు డిజైనర్, కొత్తగా ఫొటోగ్రఫీ నేర్చుకోవాలనే వారికి అవకాశం కలదు. వర్క్‌నిబట్టి జీతం 8 వేలు నుండి 25 వేలు వరకు ✆ 90663 63637.

ఇంటి పని మరియు పిల్లవాడిని చూసుకొనుటకు 30-35 సంవత్సరాల వయసు వుండి స్కూటీ నడపడం తెలిసిన మహిళ కావలెను. వసతి, భోజనం కల్పించి తగిన జీతం ఇవ్వబడుతుంది. సం: 79893 11451, తిరుపతి.

WANTED
We are hiring for Assistant store Manager post (Female Only)
Aalankarna
by Aadhi Botique
Near Lepakshi Hospital
Karkambadi Road,
Tirupati-517501
8790355079

BPO/ CALL CENTER

Wanted BPO Call Center Executive Female Telugu Qualify 10 to Any Degree Good Salary, place Renigunta Tirupati. Call: 7358126861, 9500144372

SECRETARIAT- OFFICE STAFF

Secretary Wanted at SriVidya Learning Center, English & Telugu (speaking/ typing) must. Location: Kanchi. Accommodation, meals provided. Salary based on qualifications. Call: +916302398399

TOURS AND TRAVELS

కోల్‌కత్తా, కామాఖ్య, వైద్యనాథ్, గయా 15-2-25 తేదీ 12 రోజులు, టికెట్ 22,000/- (రైలు, భోజనం, AC బస్సు, AC రూం). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504.

గురువాయూరు, బాహుబలి పాల్స్, విష్ణుమాయ, పొలాచ్చి, సేలం, ఈషా 19.10.24 తేదీ 3 రోజులు, టికెట్ 4500 (AC బస్సు) K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

ఆదిశక్తి దర్శనం..సకల పాప హరణం



శాకంబరీదేవి అలంకారంలో గంగమ్మ

బోయ కొండ (చౌడేపల్లె), న్యూస్‌టుడే: బోయకొండ గంగమ్మ శనివారం శాకంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. కలికిరికి చెందిన కూరగాయల దాత బి.శ్రీనివాసులు, తిరుపతికి చెందిన శ్రీలక్ష్మీ, సుగుణ, వేణుగోపాలరెడ్డి, బెంగళూరు మంజునాథ్, రామచంద్రారెడ్డి, పుంగనూరు ఆశారాణి, మునిరాజ, గీతాదేవిద, లబురామ్ ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈవో చంద్రమౌళి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

రాజరాజేశ్వరిదేవిగా మరగదాంబిక



కాణిపాకం: రాజరాజేశ్వరిదేవి అలంకారం..

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ మరగదాంబిక సమేత శ్రీ మణికంఠేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం రాత్రి అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులను కరుణించారు. భక్తులు సామూహిక కుంకుమార్చన చేశారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఈవో పి.గురుప్రసాద్, ఏఈవో రవీంద్రబాబు, ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్, భక్తులు పాల్గొన్నారు. **బంగారుపాళ్యం:** వజ్రాలపురం బోయకొండ గంగమ్మ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా తగ్గువారిపల్లెకు చెందిన జనార్ధన్‌నాయుడు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు, మేనేజర్ మొగిలప్ప పర్యవేక్షించారు.

గణనాథుడి సేవలో మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రమోద్‌కుమార్ అగర్వాల్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. సూపరింటెండెంట్ కోదండపాణి, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేశ్, చిత్తూరు న్యాయస్థాన సిబ్బంది ఉన్నారు.



జస్టిస్ ప్రమోద్‌కుమార్ అగర్వాల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్ కోదండపాణి

మార్కెటింగ్ శాఖలో.. విజిలెన్స్ అధికార బృందం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: మార్కెటింగ్ శాఖ ఆదాయం పెంపు, చెక్‌పోస్టుల బలోపేతమే లక్ష్యంగా జిల్లా స్థాయిలో ప్రత్యేక విజిలెన్స్ అధికారుల బృందాన్ని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంచాలకులు రామాంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా విజిలెన్స్ బృందంలో మార్కెటింగ్ శాఖ ఏడీ పరమేశ్వరన్, చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇందుమతి, పలమనేరు కమిటీ కార్యదర్శి సంజీవకుమార్, బంగారుపాళ్యం కమిటీ సూపర్‌వైజర్ గంగయ్య, చిత్తూరు కమిటీ యూడీసీ సునీల్ ఉన్నారు. విజిలెన్స్ బృందం శనివారం(ఐదో తేదీ) నుంచి 30 వరకు చెక్‌పోస్టుల తనిఖీలు నిర్వహించాలి. పంట ఉత్పత్తుల నుంచి మార్కెట్ సెస్ సక్రమంగా వసూలు చేస్తున్నారా?, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. అక్రమాలకు పాల్పడే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోనుంది. విజిలెన్స్ బృందాన్ని పర్యవేక్షిస్తూ సమగ్ర వివరాలను ఏడీ ఉన్నతాధికారులకు నివేదించాలని జేడీ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

చిత్తూరు గ్రామీణ మండల తహసీల్దారు కార్యాలయం ప్రారంభం

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చిత్తూరు గ్రామీణ మండల తహసీల్దారు కార్యాలయాన్ని శనివారం కలెక్టరు సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సోమవారం నుంచి మండల తహసీల్దారు కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ విద్యాధారి, డీఆర్వో పుల్లయ్య, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కఠారి హేమలత, తెదేపా జిల్లా నాయకులు చంద్రప్రకాష్, జయచంద్రనాయుడు, మోహన్‌రాజ్, కాంఢ్ర రమేష్‌నాయుడు, రఘు, శశికర్‌బాబు పాల్గొన్నారు.




తహసీల్దారు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే జగన్మోహన్

ప్రాణాలు తీసిన బెట్టింగ్ వ్యసనం

* శనివారం మరో రెండు ప్రాణాలు బలి

జీడీనెల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన జీడీనెల్లూరులో ఆర్థిక ఇబ్బందులతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు శుక్రవారం మధ్యాహ్నం చేసిన ఆత్మహత్యాయత్నం ఘటనలో శనివారం మరో ఇద్దరు మృతి చెందారు. శుక్రవారం రాత్రి కుటుంబ పెద్ద నాగరాజులరెడ్డి(59) చనిపోగా, శనివారం ఆయన భార్య జయంతి(48), కుమార్తె సునీత(26) మృతిచెందారు. ఈ దుర్ఘటనలో విషం తీసుకున్న నాగరాజులరెడ్డి కుమారుడు దినేష్ పరిస్థితి సైతం విషమంగానే ఉంది. మృతదేహాలను చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి, మరణోత్తర పరీక్షలు నిర్వహించి ఆదివారం జీడీనెల్లూరుకు తీసుకురానున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడటంతో గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దుఃఖసాగరంలో మునిగిపోయారు.



సునీత (పాత చిత్రం)

గ్రామంలో విషాదం..

ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న నాగరాజులరెడ్డి అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. ఈ క్రమంలో కుమారుడు దినేష్, కుమార్తె సునీతను డిగ్రీ చదివించారు. దినేష్ ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా జీడీనెల్లూరులో ఉన్న ఇంటి స్థలాన్ని ఏడాది క్రితం విక్రయించాడు. రూ.లక్షలాది నగదు బెట్టింగ్‌లో పోయినా మళ్లీ దాన్ని వదలక మరిన్ని అప్పులు చేశాడు. సొంతింటిపై బ్యాంకు రుణం పొందాలని గత నెలరోజులుగా చేసిన ప్రయత్నం విఫలమైంది. దీంతో దిక్కుతోచక కుటుంబ సభ్యులు నలుగురూ కలిసి పురుగుల మందు తాగడం, వారిలో ముగ్గురు మృతి చెందడం గ్రామస్థులను తీవ్రంగా కలచివేసింది.

మొగిలిఘాట్ రోడ్డులో నాలుగు వాహనాల ఢీ

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: చిత్తూరు, పలమనేరు జాతీయ రహదారిలోని దొరచెరువు వద్ద శనివారం సాయంత్రం వరుసగా నాలుగు వాహనాలు ఒక దాన్ని మరొకటి ఢీకొన్నాయి. బెంగళూరు నుంచి చిత్తూరు వెళ్తున్న కారు వేగ నిరోధకం వద్ద నెమ్మదించగా.. ఆ సమయంలో దాని వెనుక వస్తున్న ట్యాంకర్ సైతం వేగం తగ్గగా.. దాని వెనుక ఉన్న కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో ట్యాంకర్ ముందున్న కారును ఢీకొనడం అదికాస్తా.. ముందు వెళ్తున్న మరో గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొంది. ఇలా నాలుగు వాహనాలు వరుసగా ఒకదాన్ని మరొకటి ఢీకొని దెబ్బతిన్నాయి. అవి రహదారిపై నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాల్లో ప్రయాణిస్తున్న కొందరికి స్వల్ప గాయాలయ్యాయి.

గ్రామస్థుల చేతిలో కొండచిలువ హతం

వెదురుకుప్పం: కొమరగుంటలో శుక్రవారం అర్ధరాత్రి నివాసాల మధ్య సంచరిస్తూ హడలెత్తించిన కొండచిలువ గ్రామస్థుల చేతిలో శనివారం ఉదయం హతమైంది. కొండచిలువ దాగిన బొరియలో పెద్దసైజు గుడ్లు ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు.

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతు ధర)	123
రిటైల్	145
లేయర్	110
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్ లెస్	239
లేయర్ మాంసం	187

మామిడి రైతుకు అందిన బిల్లులు

పాలసముద్రం, న్యూస్‌టుడే: మామిడి కాయలు.. కంపెనీలకు విక్రయించి నెలలు గడిచినా నేటికీ బిల్లులు అందకపోవడంతో మామిడి రైతుల కష్టాలపై గత నెల 28న 'ఈనాడు'లో 'బిల్లులు రాలేదని మామిడి రైతు ఆవేదన' శీర్షికన వార్త ప్రచురితమైంది. ఎస్ఆర్ఆర్‌కండ్రిగ పంచాయతీ తొట్టికండ్రిగ గ్రామానికి చెందిన వెంకటేశులు ఆవేదనపై స్పందించిన గంగాధరనెల్లూరు జైన్ ఫ్యాక్టరీ అధికారులు బిల్లులు అందజేశారు.

జడ్పీ పరిధిలో 523 మంది బదిలీ

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: జడ్పీ, మండల పరిషత్తు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయాల్లోని ఉద్యోగులు, జడ్పీ ఉన్నత పాఠశాల్లోని బోధనేతర సిబ్బంది బదిలీ ప్రక్రియ పూర్తయింది. బదిలీ అయిన వారిలో ఏవోలు 39 మంది, ఎగువ శ్రేణి సహాయకులు 78మంది, దిగువ శ్రేణి సహాయకులు 148మంది, ముద్రలేఖికులు 55మంది, రికార్డు సహాయకులు 36 మంది, డ్రైవర్లు ముగ్గురు, కార్యాలయ సహాయకులు 164మంది ఉన్నారు.

రెస్కో ఉద్యోగి అరెస్టు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: రెండు కేసుల్లో ఏ3గా ఉన్న రెస్కో జేఈ క్రిష్ణమూర్తిని శనివారం అరెస్టు చేసి, న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా 14 రోజుల పాటు రిమాండు విధించినట్లు అర్బన్ సీఐ జీటీ నాయుడు తెలిపారు. రెస్కోలో డీజిల్ బిల్లుల్లో అవకతవకలు, అక్రమ పదోన్నతులు కల్పించడంపై ప్రస్తుత ఎండీ సోమశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనను అరెస్టు చేశారు. ఇప్పటికే రెస్కో మాజీ ఛైర్మన్ సెంథిల్ కుమార్ బెయిల్‌పై బయట ఉన్నారు. ఏ2గా ఉన్న మాజీ ఎండీ సుబ్రహ్మణ్యం అనారోగ్యం కారణంగా పోలీసులు 41ఏ నోటీసులు ఇవ్వగా సొంత పూచికత్తుపై ఉన్నారు.

టెట్‌కు 220 మంది హాజరు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: టెట్ జిల్లాలోని రెండు, చెన్నైలో ఓ కేంద్రంలో శనివారం నిర్వహించారు. 265మందికి గాను 220మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలోని ఎస్వీసెట్ కళాశాలలో 101మందికి గాను 86మంది, మదర్‌థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో 131మందికి గాను 110మంది, చెన్నై కేంద్రంలో 33మందికి గాను 24మంది పరీక్ష రాశారని అధికార వర్గాలు తెలిపాయి.

21 మందికి రూ.2.10 లక్షల జరిమానా

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 21 మందికి జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమాదేవి తీర్పునిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో చిత్తూరు ట్రాఫిక్ సీఐ నిత్యబాబు శుక్రవారం డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు చేపట్టి, మద్యం తాగినట్లు నిర్ధారించి 21 మందిపై కేసులు నమోదు చేశారు. వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి ఉమాదేవి పూర్వాపరాలు పరిశీలించి రూ.10 వేలు చొప్పున 21 మందికి రూ.2.10 లక్షల జరిమానా విధించారు.

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి



అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయానికి రెండు వాటర్ డిస్పెన్సర్‌లను అరగొండ సప్తగిరి గ్రామీణ బ్యాంకు శాఖ వారు శనివారం వితరణగా అందజేశారు. **-న్యూస్‌టుడే, తవణంపల్లె**

డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌ను సత్కరిస్తున్న ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం నాయకులు

చిత్తూరు కలెక్టరేట్: నగర పాలక సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్ డ్రైవర్లకు ఉద్యోగోన్నతి కల్పించాలని చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్‌కు ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పన్నీర్‌సెల్వం విన్నవించారు. శనివారం కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా వారు కలిసి సత్కరించారు. పన్నీర్‌సెల్వం మాట్లాడుతూ పొరుగుసేవల కింద పనిచేస్తున్న డ్రైవర్లను ఆప్కాస్‌లో విలీనం చేసి కనీస వేతనం రూ.24,500 చెల్లించాలన్నారు. నాయకులు రోషన్‌బాషా, షణ్ముగం, రామన్న, మురళీమోహన్, అరుణ్, బాబు, వెంకటేశులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా సమాజానికి ఉపయోగపడాలి



విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. శనివారం నగరంలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన ఆర్కే డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డేలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు, మెమెంటో అందజేశారు. కరస్పాండెంట్ డీకే బద్రినారాయణ, ప్రిన్సిపల్ రమేష్‌బాబు, సీతమ్స్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటాచలపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు సాదర వీడ్కోలు



తిరుమల పర్యటనకు వచ్చి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబుకు ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ శనివారం సాదర వీడ్కోలు పలికారు. **-న్యూస్‌టుడే, ఐరాల**



గరుడ వాహనంపై విహారం: బంగారుపాళ్యం: పెరటాసి శనివారం సందర్భంగా నల్లగాంపల్లెలో శ్రీవెంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. **పెనుమూరు:** కలిగిరికొండ, **పాలసముద్రం:** శ్రీకావేరిరాజుపురం కొండపై శ్రీవెంకటేశ్వరస్వామి వారికి పానకాలు తీసుకెళ్లి పూజలు చేశారు.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు ఆఫీసు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (6 అక్టోబర్ 2024 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91547 72006 & 80080 02165** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలియజేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.





ఈనాడు సినిమా

ముంబయిలో వార్ 2 సన్నాహాలు


ఎన్టీఆర్

'దేవర' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడీ ఉత్సాహం తోనే 'వార్ 2' కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. ఆయన.. హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం తారక్‌పై ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మళ్లీ ఈ చిత్ర సెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ నెల మూడో వారం నుంచి తారక్ రంగంలోకి దిగనున్నట్లు బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. దీని కోసం ముంబయిలో ఓ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని, అందులోనే ఎన్టీఆర్ - హృతిక్‌లపై ఓ పాట తెరకెక్కిస్తారని ప్రచారం సాగుతోంది. నవంబరు నుంచి మళ్లీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

'దేవర 2' ఎప్పుడంటే..

'దేవర: పార్ట్ 1'కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో రెండో భాగంపై అంచనాలు రెట్టింపవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా 'దేవర: పార్ట్ 2' ఎప్పుడు మొదలవుతుందన్న అంశంపై ఎన్టీఆర్ స్పందించారు. "'దేవర 1' చిత్రీకరణ సమయంలోనే పార్ట్2 లోని కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. 'దేవర' తొలి భాగం విజయం సాధించడంతో మాపై బాధ్యత పెరిగింది. ఈ చిత్రం కంటే సీక్వెల్ ఇంకా బాగుంటుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. ఈ చిత్రం కోసం కొరటాల శివ ఎంతో కష్టపడ్డారు. అందుకే తనని ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా" అన్నారు ఎన్టీఆర్.

కంగనా రనౌత్ త్రిపాత్రాభినయం?


కంగనా రనౌత్

'తను వెడ్స్ మను'.. బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని చిత్రమిది. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో కంగనా రనౌత్, ఆర్.మాధవన్ జంటగా కనిపించి తను, మను పాత్రల్లో చేసిన సందడి ప్రేక్షకులను మెప్పించింది. ఆనంద్ ఎల్ రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'తను వెడ్స్ మను రిటర్న్స్' మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే ఈ సిరీస్‌లో 'తను వెడ్స్ మను 3'ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. తాజాగా దీని గురించి ఓ ఆసక్తికర విషయం బయటికొచ్చింది. ఈ రాబోయే చిత్రంలో కంగన త్రిపాత్రాభినయం చేయబోతున్నట్లు సమాచారం. "కంగన తొలిసారి తన కెరీర్‌లో మూడు భిన్నమైన పాత్రల్లో కనిపించడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారు. ప్రస్తుతం దర్శకుడు స్క్రిప్ట్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ మూడో భాగాన్ని మరింత వినోదాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

మనిషిలో ఆశ సావనంతవరకూ నా యాపారానికి సావుండదు


వరుణ్ తేజ్

"మనకి ఏది అవసరమో అదే ధర్మం" అంటున్నారు వరుణ్ తేజ్. ఇప్పుడాయన హీరోగా కరుణ కుమార్ తెరకెక్కిస్తున్న చిత్రం 'మట్కా'. రజనీ తాళ్లూరి, విజేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి కథానాయికలు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం విజయవాడలో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రంలో వరుణ్ నాలుగు కోణాల్లో సాగే పాత్రలో అలరించారు. "విశాఖపట్నం అంటే ఒకటే సముద్రం గుర్తుకు రావాలి.. లేదా ఈ వాసు గుర్తుకు రావాలి", "మనిషిలో ఆశ సావనంతవరకు నా యాపారానికి సావుండదు" అంటూ టీజర్‌లో వరుణ్ పలికిన సంభాషణలు ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. ఈ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. "ఏ సినిమాకైనా విడుదలైన తొలి రోజు విజయవాడలో హిట్ టాక్ వస్తే.. అది మన విజయం ఖాయం. నన్ను చాలా మంది 'గద్దలకొండ గణేష్' లాంటి చిత్రాలు మళ్లీ చేయట్లేదేంటని అడుగుతుంటారు. నా నుంచి అలాంటి సినిమా ఎదురు చూస్తున్న వాళ్ల కోసమే ఈ 'మట్కా'" అన్నారు.

- న్యూస్‌టుడే, విజయవాడ(గాంధీనగర్)

ప్రేమతో చేసినా.. తప్పు తప్పే!


సుధీర్‌బాబు, ఆర్ణ

"నా కోసం చేస్తే తప్పు కాదు, అది నాన్న కోసం తప్పదు" అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా అభిలాష్ రెడ్డి కంకర తెరకెక్కించిన చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. సునీల్ బలుసు నిర్మించారు. ఆర్ణ కథానాయిక. సాయిచంద్, సాయాజీ షిండే, రాజు సుందరం ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 11న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే హీరో మహేశ్‌బాబు శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే కథ. "కళ్లజోడు పెట్టుకుంటే ప్రపంచం మారిపోదు. ప్రేమతో చేసినంత మాత్రాన తప్పు తప్పు కాకుండా పోదు" లాంటి సంభాషణలు మనసుల్ని హత్తుకునేలా ఉన్నాయి.

'ఖడ్గం'లాంటి చిత్రాన్ని మళ్లీ తీయలేం: శ్రీకాంత్



కృష్ణవంశీ, శ్రీకాంత్

"ఎన్ని తరాలు మారినా సరే దేశభక్తి చిత్రాలన్నింటిలో 'ఖడ్గం' గొప్ప చిత్రంగా ఉంటుంద"న్నారు నటుడు శ్రీకాంత్. ఆయన, రవితేజ, ప్రకాశ్‌రాజ్ ప్రధాన పాత్రల్లో కృష్ణవంశీ తెరకెక్కించిన విజయవంతమైన సినిమా 'ఖడ్గం'. ఇది ఈ నెల 18న రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. "నేను చేసిన చిత్రాల్లో అత్యుత్తమమైన సినిమా ఇది. చాలా మంది నన్ను 'ఖడ్గం' లాంటి చిత్రం చేయమని అడుగుతుంటారు. కానీ, అలాంటి సినిమాని మళ్లీ తీయలేం. ఎందుకంటే ఇదొక మాస్టర్‌పీస్. నిజానికి ఇది మళ్లీ ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది" అన్నారు. "భారతీయ జెండా ఒక 'ఖడ్గం' అనే ఉద్దేశంతో ఈ సినిమాకి ఆ పేరు పెట్టాం" అన్నారు దర్శకుడు కృష్ణవంశీ. ఈ కార్యక్రమంలో శివాజీ రాజా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ నిజమైనా.. బాధే ఎక్కువ!

మరిన్ని విశేషాలు https://epaper.eenadu.netలో

ఓ 'అభిమాని' కథ


కె.రాఘవేంద్రరావు

'అభిమాని'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు సురేశ్ కొండేటి. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రాంబాబు దోమకొండ తెరకెక్కించారు. ఎస్కే రెహ్మాన్, కంద సాంబ శివరావు నిర్మించారు. అక్సాఖాన్ కథానాయిక. ఇది త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు కె.రాఘవేంద్రరావు శనివారం ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. "నేను గతంలో కొన్ని చిత్రాల్లో నటించా. అవన్నీ ఒకెత్తు.. ఈ సినిమా మరొకెత్తు. దీంట్లో నాది ప్రధాన పాత్ర. నటుడిగా నేను మరో స్థాయికి చేరుకోవడానికి ఇది దోహదం చేస్తుందని నమ్ముతున్నా" అన్నారు నటుడు సురేశ్ కొండేటి.

కాలంతో ముడిపడిన ప్రయాణం


అమృత చౌదరి, సాయి రోనక్

సాయి రోనక్, అమృత చౌదరి జంటగా కల్యాణ్ చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'రివైండ్'. సురేశ్, అభిషేక్ విశ్వకర్మ, నాగి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 18న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. "కాల ప్రయాణంతో ముడిపడి ఉన్న ప్రేమకథతో సైన్స్ ఫిక్షన్ జానర్ చిత్రంగా దీన్ని రూపొందించాం" అన్నారు దర్శక నిర్మాత కల్యాణ్ చక్రవర్తి. ఈ కార్యక్రమంలో అమృత, తుషార పాలా తదితరులు పాల్గొన్నారు.

నిర్మాతల్ని రక్షించడమే సినిమా లక్ష్యం కాదు!


శ్రీను వైట్ల

పసందైన వినోదంతో పాటుగా అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత 'విశ్వం'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 11న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు శ్రీను వైట్ల.

సినిమాల నుంచి ఇన్నేళ్ల విరామానికి కారణమేంటి?

"నేను సినిమాలు తెరకెక్కించే తీరును.. వాటిలోని వినోదాన్ని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. కాకపోతే థీమ్‌లు రిపీట్ అవుతున్నాయని వాళ్లు ఫీలవుతున్నారు. అందుకే కాస్త విరామం తీసుకుని దీనిపై పని చేశా. ఈతరం ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్లుగా సరికొత్త థీమ్ సిద్ధం చేసి.. దానికి నాదైన వినోదాన్ని అనుసంధానం చేసి సినిమా చేయాలని నిర్ణయించుకున్నా. కాకపోతే ఇదంత తేలికైన విషయం కాదు. అందుకే కాస్త ఆలస్యమైనా అన్ని జాగ్రత్తలు తీసుకుని 'విశ్వం'ను పట్టాలెక్కించా".

ఈ 'విశ్వం' ప్రయాణం ఎలా మొదలైంది? ఈ సినిమా ఎలా ఉంటుంది?

"గోపీచంద్‌తో సినిమా చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నా. తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశా. సమాజంలో ఉన్న ఓ సమస్యను ఆధారం చేసుకుని ఈ కథను తీర్చిదిద్దాం. దీన్నొక లైన్‌గా చెప్పాలంటే విశ్వం అనే పాత్ర చేసే భావోద్వేగ భరిత ప్రయాణంగా ఉంటుంది".

'అమర్ అక్బర్ ఆంటోని' పరాజయంపై మీరేమంటారు?


"ఓ గందరగోళ పరిస్థితిలో తీసుకున్న నిర్ణయమది. ఆ సినిమా ద్వారా నిర్మాతలకు లాభాలొచ్చాయి. కానీ, ఈ చిత్ర ఫలిత ప్రభావం నాపై పడింది. కేవలం నిర్మాతల్ని రక్షించడం మాత్రమే సినిమా కాదు.. ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని కథ విషయంలో రాజీ పడకుండా మూవీ చేయాలని అర్థమైంది".

మాస్ 'హరుడు'


వెంకట్

వెంకట్ హీరోగా రాజ్ తాళ్లూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'హరుడు'. హెబ్బా పటేల్ కథానాయిక. సలోని కీలక పాత్ర పోషిస్తోంది. ప్రవీణ్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో వెంకట్ మాట్లాడుతూ.. "ఇది అన్ని రకాల వాణిజ్య హంగులతో మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంద"న్నారు.

దేవుడు రాసిన స్క్రిప్ట్


శ్రద్ధా దాస్

శ్రద్ధా దాస్, అజయ్, మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్న చిత్రం 'త్రికాల'. స్క్రిప్ట్ ఆఫ్ గాడ్.. అన్నది ఉపశీర్షిక. రాధికా శ్రీనివాస్ నిర్మాత. ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌ను నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ.. "కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారం చేసుకుని ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నాం" అన్నారు.

నూతన భవనాలు నిర్మించాలి


ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న ఇన్‌ఛార్జి డీసీహెచ్ఎస్ ప్రభావతి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: చిత్తూరు ప్రభుత్వాసుపత్రిని ఇన్‌ఛార్జి డీసీహెచ్ఎస్ ప్రభావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సేవలతో పాటు.. రోగులకు ఉన్న వసతులు పరిశీలించారు. వార్డులు పాతబడి ఉండటం, అత్యవసర విభాగం పైకప్పు చమ్మగించేలా ఉండటంతో పాత భవనాలు నేలకూల్చి కొత్తవాటి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అత్యవసరంగా వసతుల కల్పన అవసరమైతే ఆస్పత్రి అభివృద్ధి నిధులు వినియోగించాలని, పాత ఓపీ గది, అత్యవసర విభాగం గదులను నెమ్మదిగానైనా కూల్చి, వాటి స్థానాల్లో కొత్త భవనాలు నిర్మించాలని సూచించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి, వ్యయం, ఇతర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆమె వెంట చిత్తూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ

పూతలపట్టు: మాజీ వైస్ ఎంపీపీ, వైకాపా రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి ప్రజలకు సేవలందించి వారి మన్ననలు పొందారని ఆయన సతీమణి గౌహతిరెడ్డి తెలిపారు. ఆయన వర్ధంతి పురస్కరించుకుని శనివారం సుబ్బారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆయన నివాసంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సుబ్బారెడ్డి కుమారులు తేజేశ్వరరెడ్డి, గుణేశ్వర రెడ్డి, ఎంపీపీ కుమారి, జడ్పీటీసీ సభ్యులు దేవిక, సర్పంచి మసలామణి, ఉపసర్పంచి బాబురెడ్డి, వైకాపా కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో సిబ్బంది సేవలు ప్రశంసనీయం


అర్చకుడికి బహుమానం అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో గురుప్రసాద్

కాణిపాకం: వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ తెలిపారు. ఆస్థాన మండపంలో బ్రహ్మోత్సవాల బహుమతులను శనివారం అందజేశారు. ఈవో పి.గురుప్రసాద్, ఈఈ వెంకటనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు వి.గిరిధర్‌బాబు, మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచి కేసీ మధుసూదన్‌రావు ఉన్నారు. ✷ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈవో పి.గురుప్రసాద్ తిరుపతిలో అందజేశారు. ఆలయ వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించారు. ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

విజయపురం: ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి అనిల్‌కుమార్ కోరారు. మండలంలోని ఆలపాకం పంచాయతీని ఆయన శనివారం సందర్శించారు. ఫీవర్, లార్వా సర్వే కార్యక్రమాలను ఏఎన్ఎం, ఆశా, వైద్యాధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి జాగ్రత్తలు వివరించారు. అడిషనల్ డీఎంహెచ్‌వో రామచంద్రారెడ్డి, వైద్యాధికారి సోమశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి అనిల్‌కుమార్

అర్ధనారీశ్వరీ.. నమామి


సంతపేట: డీవిరోడ్డులోని అంకాళ పరమేశ్వరి ఆలయంలో అర్ధనారీశ్వరిగా అమ్మవారు ✷ కలెక్టరేట్: గిరింపేట దుర్గాంబ దేవస్థానంలో లలితాదేవి అలంకరణ ✷ జీడీనెల్లూరు: ఆత్మకూరులో ఓంశక్తిగా.. ✷ ఐరాల: అన్నపూర్ణాదేవి అలంకారంలో పాలేటి గంగమ్మ ✷ నగరి: బుగ్గదేవాలయంలో చంద్రగంట అలంకరణలో అన్నపూర్ణాదేవి ✷ పుత్తూరు: అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీమానసదేవి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలోని సంతపేటలోని జీజేఎం సుఖీభవ హాల్‌లో నవచండీ యాగంలో భాగంగా ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ దంపతుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. గణపతి, దుర్గ హోమం, మన్యుశుద్ధ పూజాది క్రతువులు నిర్వహించారు. గిరింపేట దుర్గాంబ దేవస్థానంలో లలితాదేవిగా అమ్మవారు అనుగ్రహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చిన్నశేష వాహనంపై స్వామివారు విహరించారు. తవణంపల్లె: దిగువమాఘంలోని శివాలయంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


✷ పుత్తూరు: మీనాక్షీ అమ్మన్ అలంకరణలో శ్రీద్రౌపదీదేవి ✷ పుత్తూరు: గాయత్రీదేవి అలంకరణలో శ్రీదేశమ్మ.. ✷ కార్వేటినగరం: వైష్ణవిదేవి అలంకరణలో బంగారమ్మ ✷ కలెక్టరేట్: శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చిన్నశేష వాహనంపై స్వామివారి విహారం


నగరి: ఓంశక్తి ఆలయంలో పేదలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ఆలయానికి సాయం

చిత్తూరు గ్రామీణ: దిగుమాసాపల్లె పంచాయతీ గోవిందరాజుల స్వామి గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి పాదాలకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తెదేపా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్‌నాయుడు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండపై ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరపున రూ.5 లక్షలు అందజేయనున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవికి ముక్కుపుడక అందజేత

కార్వేటినగరం: శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో వెలసిన శ్రీమహాలక్ష్మీదేవికి స్థానిక దాతలు పులిచెర్ల బాలచంద్ర, పులిచెర్ల చిరంజీవిరెడ్డి కుటుంబ సభ్యులు బంగారు ముక్కు పుడకను శనివారం వితరణగా అందజేశారు. ఆలయాధికారి సురేష్‌కుమార్, అర్చకులు గోపాలాచార్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటప్రసాద్

గళ్ల పరీక్షలు చేయండి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెండు వారాలకు పైబడి దగ్గు, జలుబు కేసులు వస్తే గళ్ల పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితి గుర్తించాలని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటప్రసాద్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం ల్యాబ్ టెక్నీషియన్లకు సమావేశం జరిగింది. గళ్ల పరీక్షలో క్షయ పాజిటివ్‌గా తేలితే ఆరు నెలల పాటు మందులు, పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. కుష్ఠు లక్షణాలుగా తేలితే ఉచిత మందులు పంపిణీ చేసి పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా మలేరియా అధికారి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి దుస్తులు అందిస్తున్న పార్థసారథినాయుడు

నిరాశ్రయుల కేంద్రంలో సేవా కార్యక్రమం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: పెరటాసి మాసం మూడో శనివారం సందర్భంగా స్థానిక గంగనపల్లెలోని నిరాశ్రయుల వసతిగృహంలో మాజీ కౌన్సిలర్ పార్థసారథినాయుడు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాసితులకు దుస్తులు వితరణ చేశారు. మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారు. లీలావతి, సరస్వతి, స్వప్న, రోహిత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

చెరకు రైతులకు న్యాయం జరిగేలా చూస్తా: సీఎం


సీఎం చంద్రబాబుకు వినతి ఇచ్చి మాట్లాడుతున్న చక్రపాణిరెడ్డి

నింద్ర, న్యూస్‌టుడే: రేణిగుంట విమానాశ్రయంలో సీఎం చంద్రబాబును.. కొప్పేడు గ్రామానికి చెందిన శ్రీశైలం ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సీఎంతో కాసేపు చర్చించారు. ✷ సీఎం చంద్రబాబును నేటమ్స్ షుగర్స్ జోన్ పరిధిలోని నేతాజీ చెరకు రైతు సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణరెడ్డి, ఆవుల శ్రీనివాసులు యాదవ్ రేణిగుంట విమానాశ్రయంలో కలిశారు. నేటమ్స్ యాజమాన్యం చెరకు రైతులకు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన రైతులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా నాగరాజ


ధ్రువపత్రం అందుకుంటున్న నాగరాజ

ఐరాల, న్యూస్‌టుడే: మండలంలోని కోళ్లపల్లె పంచాయతీ చెంగనపల్లెకు చెందిన ఏఆర్ నాగరాజ వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా ఎంపికయ్యారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంపా నాగేశ్వరరావు చేతుల మీదుగా వ్యక్తిత్వ శిక్షకుడిగా ధ్రువపత్రం అందుకున్నారు.

ఇంటింటా తపాలా సేవలు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉత్తరాల బట్వాడాతో పాటు పొదుపు, బీమా రక్షణ కల్పించే దిశగా ప్రతి కుటుంబానికి తపాలాశాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పుత్తూరు తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ సతీష్ పేర్కొన్నారు. కార్యాలయంలో శనివారం కార్యాలయానికి వచ్చిన ఖాతాదారులు, మహిళలకు మెయిల్ ఓవర్సీర్లు మురళి, రాహుల్ కలిసి ఆయన తపాలా ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ నెల 11 నుంచి వారం రోజుల పాటు తపాలా వారోత్సవాలు నిర్వహించనున్నామని, మంగళవారం గుర్తించిన తపాలా కార్యాలయాల్లో ఆధార్ సేవ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. తమ సేవలు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


మహిళలకు సేవల గురించి వివరిస్తున్న తపాలా ఇన్‌స్పెక్టర్ సతీష్

అదుపు తప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తా

పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాపానాయుడు పేట సమీపంలోని స్వర్ణముఖి నది నుంచి పుత్తూరుకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ శనివారం తెల్లవారుజామున పున్నమి హోటల్ వద్ద అదుపు తప్పి తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై బోల్తా పడింది. ఈ సమయంలో భారీ వాహనాలు ఏమీ రాకపోవడంతో ప్రమాదం తప్పింది. ట్రాక్టరు డ్రైవర్‌కు ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అతివేగమే కారణమని స్థానికులు తెలిపారు.

ఎన్‌హెచ్ఆర్‌సీలో నూతన నియామకాలు

చిత్తూరు గ్రామీణ: పీడిత ప్రజల హక్కుల సాధనకు జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్ఆర్‌సీ) పోరాటం చేస్తుందని సంస్థ జాతీయ కార్యదర్శి రవి తెలిపారు. ఎన్‌హెచ్ఆర్‌సీలో నూతనంగా నియమితులైన వారికి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో నియామకపత్రుల్ని అందజేశారు. కార్మిక హక్కుల విభాగం రాష్ట్ర కార్యదర్శిగా డేవిడ్, ఎన్‌హెచ్ఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శిగా సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కలవకుంట రాజగోపాల్‌ను నియమించినట్లు చెప్పారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు ధనుంజయనాయుడు, నాయకులు పూర్ణచంద్ర, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందిస్తున్న ఎన్‌హెచ్ఆర్‌సీ నాయకులు

యువకుడికి తీవ్రగాయాలు

గుడిపాల: 189.కొత్తపల్లె మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో 189.కొత్తపల్లె ఎస్సీ కాలనీకి చెందిన శేఖర్(19) తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనంలో చీలాపల్లె సీఎంసీకి తరలించారు. కేసు నమోదు చేశామని ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మహతి ఫౌండేషన్ సహకారంతో కుప్పం పీఈఎస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

83 మంది కంటి శస్త్ర చికిత్సకు ఎంపిక

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలోని విజిలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారిణి పూజిత తెలిపారు. 291 మందికి పరీక్షలు నిర్వహించగా 83 మందికి కంటి శస్త్ర చికిత్సలు ఎన్నికైనట్లు వివరించారు. 192 మందికి కంటి అద్దాలు అందిజేయనున్నట్లు చెప్పారు.

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

నేడు ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు హేమంత్‌రెడ్డి, కిషోర్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఎంపిక చేపట్టనున్నామని శనివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ఆర్థిక సాయం

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలం పరిధిలోని లింగాపురానికి చెందిన తెదేపా కార్యకర్త సదాశివయ్య అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, పెరుమాళ్, సుబ్రమణి, చంద్రబాబురెడ్డి, మోహన్, రామచంద్రారెడ్డి సంతాపం వ్యక్తం చేసి, ఆయన భౌతిక ఖాయానికి నివాళులర్పించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.



చందన జయరాంను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్, తదితరులు

గోశాల గోడు వినరూ..!

- కలగా మిగిలిపోయిన వసతుల కల్పన
- కూటమి నేతలపైనే ఆశలు



గోశాలలోని పశువులు



మేతమేస్తున్న పశువులు

పలమనేరు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన గోశాల ఊసెత్తలేదు. దీంతో వసతుల కల్పన కలగానే మిగిలిపోయింది. భావితరాలకు పశుసంపద గొప్పదనాన్ని చాటి చెప్పడానికి తితిదే గో సంరక్షణ ట్రస్టు సబ్ కమిటీ కంకణం కట్టుకుంది. 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం పట్టణానికి 8 కి.మీ దూరంలో గోసంరక్షణశాల కోసం 450 ఎకరాల స్థలాన్ని సేకరించింది. ఇక్కడ పశువులను సంరక్షించడమే కాకుండా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందించింది. ఇందుకోసం రూ.40.77 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అప్పటి తితిదే పాలకవర్గం తీర్మానం చేసింది. అత్యంత ఆధునిక సాంకేతిక విధానాలతో దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో కూడిన పర్యాటక కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేసేలా ప్రణాళికలను రూపొందించారు. పలు రకాల పాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించే స్టాళ్లు కూడా ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అప్పట్లో గోసంరక్షణ శాలలో 750 పశువులు ఉండగా ప్రస్తుతం 420కి తగ్గిపోయాయి. ఒంగోలు, షాహీవాల్ వంటి మేలు రకాల జాతి పశువుల పునరుత్పత్తి చేయాలనే పథకం కూడా మూలనపడింది. సంప్రదాయ దేశవాళీ పశువులను పునరుత్పత్తి చేసి రైతులకు సరఫరా చేయాలని నిర్ణయించారు. ఈ కేంద్రం నాలుగో నంబరు జాతీయ రహదారి పక్కనే ఉండటంతో కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తిరుమలకు వచ్చే భక్తులు పశువులను చూడటానికి ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఇవేవీ అమలు కావడంలేదు.

రైతుశిక్షణ కేంద్రం ఏది

ఇక్కడ పర్యాటకులకే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులకు పశుపోషకు సంబంధించిన అంశాలను బోధించే శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలనుకున్నారు. ఈ కేంద్రంలో అత్యంత ఆధునిక డిజిటల్ స్క్రీన్‌లతో రైతులకు అర్థమయ్యేలా బోధనతో పాటు గోశాల కోసం ప్రస్తుతం ఉన్న 25 షెడ్ల స్థానంలో మరో 25 షెడ్లు నిర్మించాలన్నది ఉద్దేశం. అయితే ఐదేళ్ల తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వ పాలనలో అమలుకు నోచుకోలేదు. దానికి అవసరమైన నిధుల విడుదల కాకపోవడంతో గోశాల ఎదుగుబొదుగు లేకుండా పోయింది.

పరిశీలిస్తున్నాం

పలమనేరు సమీపంలో పశు సంపదను వృద్ధి చేయడంతో పాటు సంప్రదాయాన్ని కూడా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం. గోసంరక్షణశాల అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ఉన్నాం. అవసరమైతే గోశాల అభివృద్ధి కోసం దాతల సహకారం తీసుకుంటాం. - **హరినాథరెడ్డి, డైరెక్టర్, గోసంరక్షణశాల, తితిదే, తిరుపతి**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే

సమస్య: గ్రామంలో చెత్త, వ్యర్థాలు అధికమవడంతో దోమలు బెడద ఎక్కువగా ఉంది. వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలి.
- **జగన్నాథరెడ్డి, అడవినాథునికుంట**

సమాధానం: గ్రామంలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపడుతాం.
- **సురేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, పుంగనూరు**



ప్రోత్సాహక బహుమతులను అందిస్తున్న డీఎం సుధాకరయ్య

ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం

పుంగనూరు : ప్రజాసేవయే ప్రథమ కర్తవ్యంగా సేవలందించే ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం సాగుతుందని స్థానిక డిపో డీఎం సుధాకరయ్య అన్నారు. శనివారం డిపో ఆవరణలో ప్రోత్సాహక బహుమతుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పుంగనూరు-ముళబాగల్, పుంగనూరు-రాయచోటి మార్గాల్లో నడిచిన బస్సుల్లో ప్రయాణించిన వారిని లాటరీ పద్ధతిలో నలుగురిని ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఆర్టీసీ అధికారులు సంధ్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలి

కుప్పం పట్టణం : మహిళలు అన్ని రంగాల్లో రాణించి సత్తా చాటాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఇటీవల మిస్ ఆంధ్ర యూనివర్స్ పోటీల్లో గెలుపొందిన చందన జయరాం శనివారం కుప్పం వచ్చారు. ఆమెకు తెదేపా శ్రేణులు, కుప్పం ప్రజలు ఘన స్వాగతం పలికారు. తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్సీ ఆమెను ఘనంగా సన్మానించారు. కుప్పం ప్రాంతానికి చెందిన చందన జయరాం మిస్ ఆంధ్రగా ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి పొంది, వారు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేయాలని కోరారు. చందన జయరాంను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు జయరాం రెడ్డి, అనసూయ, సుగుణమ్మ, భాగ్యలక్ష్మీ త్రిలోక్, జాకీర్, కౌన్సిలర్ దాము తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

శాంతిపురం, న్యూస్‌టుడే: శాంతిపురంలోని విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రెస్కో ఏడీఈ హిమ్మత్ సాగర్ తెలిపారు. విద్యుత్తు లైన్ల మరమ్మతులతో పాటు జంగిల్ క్లియరెన్స్ పనుల కోసం సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రమణీయం... శ్రీవారి కల్యాణం



భక్తులకు దర్శనమిచ్చిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి


కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం ఉర్లఓబనపల్లె సమీప బేటరాయస్వామికొండ వద్ద శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం రమణీయంగా జరిగింది. తితిదే నుంచి విచ్చేసిన వేదపండితులు ప్రత్యేక హోమాలువేసి వేదపండితుల నడుమ కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఆంధ్రాతోపాటు అటు తమిళనాడు... కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణం గోవిందనామస్మరణలతో మార్మోగింది. ఈ వేడుకల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, తెదేపా నాయకులు మనోహర్ పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలతోపాటు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ● పెరటాసి మాసం మూడో శనివారం కావడంతో బేటరాయస్వామికొండకు భక్తులు పోటెత్తారు. కుప్పంతోపాటు చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చారు. రద్దీ నెలకొనడంతో పలువురు స్వామి దర్శనం చేసుకోకుండానే వెనుదిరిగారు.

కల్లూరు : మంగళంపేటలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో పేరంటాల నెల శనివారం ఘనంగా పూజలను నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో ధ్వజస్తంభ దీపం వెలిగించి గోవింద నామస్మరణతో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేయడం ఆనవాయితీ. పూజలకు బండారపు వెంకటముని కుటుంబీకులు అన్నదానం చేశారు. ● **సోమలలో...** మండలంలోని 81.ఉప్పరపల్లె పంచాయతీ కమ్మపలె, నంజంపేట, ఆవులపల్లె, మిట్టపల్లె, బురుజుపల్లె, మిట్టపల్లె పల్లె కమ్మపల్లె తదితర గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారిని ప్రత్యేక అలంకరణలుచేసి ప్రత్యేక పూజలు చేశారు.


బైరెడ్డిపలె : మూడో శనివారం సందర్భంగా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్నపల్లె శ్రీకల్యాణ వేంకటరమణస్వామి, కడపనత్తం శ్రీనలగుంద్రాయ స్వామి, బైరెడ్డిపల్లె శ్రీశేషాద్రిస్వామి, మురారి పల్లె శ్రీఓబులేశ్వరస్వామి ఆలయాల్లో అర్చకులు స్వామివారికి అభిషేకం, పుష్పాలంకరణలో అర్చనలు, పూజలు జరిపారు.



పుంగనూరు: నాగపాళ్యంలో నెలకొల్పిన దుర్గాదేవి ప్రతిమ




పలమనేరు: ప్రత్యేకఅలంకారంలో అమ్మవారు



కుప్పంపట్టణం: కొత్తపేట శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమ్మ..



సదుం: జాంద్ర పేటలో సరస్వతీదేవి..



రామకుప్పం: పంచలోహ కవచ అలంకరణలో వాసవీ మాత



బైరెడ్డిపల్లె: గాయత్రీ దేవిగా శ్రీసల్లాపురమ్మ

జయహో అమ్మా భవానీ...

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడో రోజైన శనివారం కుప్పం పట్టం, సదుం, రామకుప్పం, పలమనేరు, బైరెడ్డిపల్లి, కల్లూరు, సోమలలోని ఆలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అంలకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ● బైరెడ్డిపల్లిలోని తీర్థం గ్రామంలో వెలసిన శ్రీరామచంద్రస్వామి ఆలయంలో దసరా బ్రహ్మోత్సవాల్లో శనివారం సూర్యప్రభ వాహనంపై స్వామివారు విహరించారు. - **న్యూస్‌టుడే బృందం**

అపూర్వం విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యాసంవత్సరం పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శనివారం పాఠాలు నేర్చుకున్న బడిలో ఒకటయ్యారు. ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి ఆశీస్సులను తీసుకున్నారు. తమతో పాటు చదువుకుని పరలోకాలకు వెళ్లిన స్నేహితులు యశ్వంత్, అబ్దుల్ సమద్, మోషే, శివ, గంగాధరేలు, గురువులు యర్రంరెడ్డి, ఖాజా ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. అనంతరం పలు కార్యక్రమాలు నిర్వహించారు.

పిల్లలను పనుల్లో ఉంచరాదు



ర్యాలీలో పాల్గొన్న అధికారులు

పలమనేరు, న్యూస్‌టుడే: పిల్లలను పనుల్లో ఉంచుకుంటే చట్టరీత్యా నేరమని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కోర్టులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు వారిని హోటళ్లు, దుకాణాలు, వెల్డింగ్ షాపులు, ఇతర వాణిజ్య సముదాయాల్లో పనుల్లో ఉంచుకోరాదన్నారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమశాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. మదనపల్లెరోడ్డు, ఎంబీటీ రహదారిలో ఉన్న దుకాణాదారులకు అవగాహన కల్పించారు.

పోలీస్ వైఫల్యమే: పెద్దిరెడ్డి



అస్ఫియా అంజుమ్ తండ్రి అజ్మతుల్లాను పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరులో ఏడేళ్ల బాలిక అస్ఫియా అంజుమ్ మృతికి కారణం పోలీసుల వైఫల్యమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. శనివారం బాలిక తల్లిదండ్రులను వారు పరామర్శించి మాట్లాడారు. వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఈ నెల 9న ఖరారు కావడంతో తెదేపా నాయకులు మేల్కొంటున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో పుంగనూరు వస్తున్నందున స్థానిక రాంపల్లె వద్ద హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. పర్యటనలో మాజీ ఎంపీ రెడ్డెప్ప, నాయకులు పెద్దిరెడ్డి, అలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే, ఎంపీలు

చౌడేపల్లె: కాగతి సర్పంచి షంషీర్ కుమారుడు తన్వీర్(3) మూడు రోజులు క్రితం మృతి చెందాడు. పుత్రశోకంతో బాధపడుతున్న సర్పంచి కుటుంబ సభ్యులను శనివారం ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు.


ఏనుగుల వరుస దాడులతో పంటల ధ్వంసం



సపోటా చెట్లు ధ్వంసం చేసిన ఏనుగులు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆవులపెద్దిగారిపల్లెలో ఏనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. రెండు రోజులుగా పంటలను ధ్వంసం చేస్తున్న ఏనుగులు గురువారం రాత్రి చల్లావారిపల్లె అటవీ శాఖ బీట్ పరిధిలోకి గుంపుగా వచ్చాయి. ఆవులపెద్దిగారిపల్లెకు చెందిన రైతు కోదండయ్య పొలంలోని సపోటా, 50 అరటి చెట్లు, బొప్పాయి, అర ఎకరా పశుగ్రాసం, పూల చెట్లు, లవకుమార్ పొలంలో మామిడి చెట్లు, వీరయ్య సాగు చేసిన ఎకరా వరిపైరు ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. అలాగే రైతు ఉష ఎకరా వరిపంట, పూరేడువారిపల్లెకు చెందిన రైతు నాదముని ఎకరా వరి పంటను తొక్కి నాశనం చేశాయి. చిట్టారెడ్డిపేటకు చెందిన రమణమ్మ పొలంలోని ఎకరా టమోటా, వరి అర ఎకరా, చుక్కావారిపల్లెకు శేఖర్ వరి పంటను నాశనం చేశాయి.

కుప్పంలో పారిశుద్ధ్యంపై డ్రోన్ సర్వే



డ్రోన్‌తో కుప్పం విహంగ వీక్షణం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం పురపాలిక పరిధిలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా డ్రోన్ ద్వారా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు పురపాలిక కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. పురపాలిక వార్డుల్లో పూర్తిస్థాయిలో అధికారుల పర్యవేక్షణలో పారిశుద్ధ్య సర్వే పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

ఆలయానికి సాయం

చిత్తూరు గ్రామీణ: దిగుమాసాపల్లె పంచాయతీ గోవిందరాజుల స్వామి గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి పాదాలకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తెదేపా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్‌నాయుడు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండపై ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరపున రూ.5 లక్షలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

ఎంపీడీవో కార్యాలయంలో చేరిన సిబ్బంది

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ సహాయకులు హరికుమార్, జూనియర్ సహాయకులు సతీష్‌కుమార్ శనివారం బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతలు స్వీకరించిన రెడ్డెమ్మ



పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిషత్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా రెడ్డమ్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మదనపల్లె ఎంపీడీవో కార్యాలయం నుంచి పుంగనూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తుండిన రహంతుల్లా మదనపల్లెకు వెళ్లారు.

రఘుపతికి డీఈఈగా ఉద్యోగోన్నతి..!



కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న ఎం.సి.రఘుపతికి డీఈఈగా ఉద్యోగోన్నతి కల్పించినట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇంజినీరింగ్ విభాగంలో జరిగిన పదోన్నతుల విషయంలో తనకు అన్యాయం జరిగిందని ఎం.సి.రఘుపతి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం విదితమే.

సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి చేసిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు. ఏడాది పాటు 1707 పనులు చేసినట్లు పీడీ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధికారులు పేర్కొన్నారు. ఇందుకు గానూ రూ.7.80కోట్లు ఖర్చుచేశారని వివరించారు. వారం రోజులుగా క్షేత్రస్థాయిలో 10 మంది సామాజిక తనిఖీ అధికారులు విచారణ చేయగా రూ.28 వేలు అవినీతి జరిగినట్లు గుర్తించారు. అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా నాటిన మొక్కలు చనిపోవడం, రికార్డులు నిర్వహణ సక్రమంగా లేకపోవడం తదితర పొరపాట్లు జరిగినట్లు గుర్తించి రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో డీవైఈవో ఉమామహేశ్వర్, ఏపీడీ రవికుమార్, ఏపీవో శ్రీనివాసులు, ఎస్ఆర్పీ బుజ్జీ తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో దొంగల హల్‌చల్



శాంతినగర్‌లోని సీసీ కెమెరాలో నిక్షిప్తమైన దొంగలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు దొంగలు హల్‌చల్ చేశారు. పట్టణం శాంతినగర్, మర్రిమాను వీధిలోని నాలుగు ఇళ్లలో దొంగతనానికి ప్రయత్నించగా, రెండిళ్లలో చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు. శాంతినగర్‌లో ఇద్దరు దొంగలు ముసుగులు ధరించి, ఇంటి తలుపునకు వేసిన తాళాలను తొలగించేందుకు వీలు కాకపోవడంతో వెనుతిరుగుతున్న వీడియో ఇంటి సీసీ కెమెరాలో నిక్షిప్తమైంది. ఈ విషయమై ఇద్దరు బాధితులు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఎస్.జుబేర్

బాలుడి అదృశ్యం.. పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని బైపాస్‌రోడ్డులో వెల్డింగ్ పనిచేసుకుంటూ అమ్మమ్మ పర్వీన్‌తాజ్ ఇంటిలో ఉంటున్న ఎస్.జుబేర్(16) మూడురోజులుగా కనపడడంలేదు. జుబేర్ తండ్రి వసీమ్ శ్రీనివాసపురంలో ఉంటున్నారు. బంధువులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ దామోదరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.



అస్ఫియా అంజుమ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జనసేన నాయకులు

అస్ఫియాకు జనసేన నివాళి

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉబేదుల్లా కాంపౌండుకు చెందిన అజ్మతుల్లా కుమార్తె అస్ఫియా అంజుమ్ కిడ్నాప్‌కు గురై హత్యకు గురి కావడంతో జనసేన పార్టీ తరపున శనివారం సంతాపం తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటాన్ని ఉంచి నివాళులు అర్పించారు. నాయకులు సీవీ శ్రీనివాసులు, చిన్నరాయల్, అరుణ, పవన్‌కుమార్, ఆర్.శ్రీనివాసులు, రామకృష్ణ, మునిప్రసాద్ పాల్గొన్నారు.

విజయవాడ-కుప్పం నూతన సర్వీసుల ప్రారంభం



ఇంద్ర బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే : అధునాతన సౌకర్యాలతో కూడిన రెండు నూతన ఇంద్ర బస్సులను శనివారం ఆర్టీసీ హౌస్ వద్ద ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు ప్రారంభించారు. ఈ బస్సులు ప్రతి రోజు విజయవాడలో రాత్రి 8.10 గంటలకు, కుప్పంలో సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతాయని జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.వై దానం తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ (ఏ) బ్రహ్మానందరెడ్డి, విజయవాడ డిపో మేనేజర్ శర్మ, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, వివిధ అసోసియేషన్‌ల నాయకులు పాల్గొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రైతుల శ్రేయస్సే ధ్యేయం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రైతుల శ్రేయస్సే ప్రధాన ఉద్దేశంగా పాలేకర్ రైతు సంఘం ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం పనిచేస్తుందని ఏపీ మాస్ ప్రాజెక్టు డైరెక్టర్ వినాయకరెడ్డి అన్నారు. మండలంలోని బట్టందొడ్డి పంచాయతీ శ్రీరామాపురం గ్రామంలో నాబార్డు, ఏపీ మాస్ సహకారంతో రైతు సంఘం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరినీ సంఘాలుగా ఏర్పాటు చేసి సంఘాల్లో చేరిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలు అందేలా చేయడం, రైతాంగాన్ని ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం స్పెషలిస్టు దేవకి, ఎఫ్‌పీవో అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సీఈవో శ్రీరాములు, భానుప్రతాప్‌రెడ్డి, నాగరాజ, ప్రవీణ్ పాల్గొన్నారు.



నూతనంగా ఏర్పాటు చేసిన పాలేకర్ రైతు సంఘం ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం సభ్యులు

మెల్లగా ఆక్రమణకు రంగం సిద్ధం

పలమనేరు : మున్సిపల్ పరిధిలో ఆక్రమణలకు అడ్డు లేకుండా పోతోంది. వైకాపా పాలకవర్గం సభ్యులు కొందరు ఈ ఆక్రమణలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. వారి అండ చూసుకుని ఎక్కడ ఖాళీ దొరికితే అక్కడ రాత్రికి రాత్రి నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇప్పటికే పట్టణంలోని బాలికోన్నత పాఠశాల ఎదురుగా ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ప్రహరీని కొందరు ఆక్రమించి పళ్ల దుకాణాలు నిర్మించారు. పట్టణంలోని మార్కెట్ కమిటి ప్రహరీని ఆనుకుని రేకులతో ఒక షెడ్డు నిర్మాణాన్ని మొదలుపెట్టారు. మెల్లగా అక్కడ పక్కా భవన నిర్మాణం చేపట్టాలన్నది ఆక్రమణదారుల ఎత్తుగడ. ఇక్కడే కమిటి అధికారులు వాణిజ్య దుకాణ సముదాయాన్ని నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇదే ప్రహరీని ఆనుకుని నాలుగో నంబరు జాతీయ రహదారి వైపు 8 గదులను నిర్మించి అద్దెకు ఇచ్చారు. ఇప్పుడు మరో నాలుగు గదులు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇంతలోనే అదే ప్రదేశంలోనే ఎవరో రాత్రికి రాత్రి రేకులతో చిన్న షెడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. దీనిపై మార్కెట్ కమిటి అధికారి సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ రేకుల షెడ్డును తీయించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎన్వీరమణారెడ్డి సైతం తెలిపారు.



ప్రహరీకి ఆనుకుని నిర్మించిన షెడ్డు